# సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా


మంగళవారం 7 జనవరి 2025 : పేజీలు 8


# ప్రభుత్వ భూములను ఆక్రమించిన భూ బకాసురులు

### -ఇచ్చిన అర్జీలపై అధికారుల స్పందన ఏది? -టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందులలో ప్రభుత్వ భూ ఆక్రమణలపై అధికారులకు ఇచ్చిన అర్జీలకు అధికారులు స్పందించడం లేదని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం విలేకరులతో మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో కొంతమంది వ్యక్తులు ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని ఇండ్ల ప్లాట్లు వేసి అమ్ముకుంటున్నారన్నారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చిన వారిలో స్పందనే లేదన్నారు. పట్టణంలోని రంగనాథ స్వామి దేవస్థానం సమీపంలో సర్వే నంబర్లు 295/1,295/3, 295/5,295/8,296, వంక పరంబోగు, రాళ్లగుట్టలు, చుక్కల భూమి, కాలువల పై ప్లాట్లు వేసి ఈ సర్వే నంబర్లలోని భూమిని ఇష్టానుసారంగా అమ్ముకున్నారన్నారు. ఎర్రగుడిపల్లె, వెలమవారిపల్లె ప్రభుత్వ భూమి సర్వే నెంబర్లు 99,101,215,216,133,139,164, ఈ సర్వే నెంబర్లు కూడా ఆక్రమించుకొని ప్లాట్లు వేసి ఇష్టాచారంగా అమ్ముకున్నారన్నారు. మిగతా 2లో




### ఆ ఏ.ఈ పై అంత ప్రేమ ఎందుకో -విచారణ పేరుతో సాగదింపులా,, -ఆధారాలు ఉన్నా అలసత్వం ఎందుకు..

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** సుండుపల్లి మండలం తిమ్మసముద్రం సాగునీటి చెరువు సంఘం ఎన్నికలలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారిపై చర్యలు తీసుకునేందుకు విచారణ పేరుతో నాన్చుడే నాన్చుడు అంటూ సాగదీస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. సాగునీటి సంఘం ఎన్నికల లో స్పష్టంగా సదరు అధికారి అడ్డదిడ్డంగా వ్యవప ారించాలని స్పష్టంగా ఆధారాలతో సహా అర్థమవు తున్నా, విమర్శలు వెల్లువెత్తుతున్న అధికారులు విచారణ పేరుతో కాలం వెల్లదీస్తూ ఆ అధికారిపై చర్యలు లేకుండా విషయాన్ని పక్కదారి పట్టించే యోచనలో అధికారులు ఉన్నారా అని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల విషయంలో నిబంధనలు మేర వ్యవహరించాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్న మరి ఆ అధికారి ఎందుకు అనర్హులను అర్హులుగా చూపిస్తూ ప్రేమ కురిపించారో ఎవరికి అంతుపట్టడం లేదనీ పలువురు విమర్శిస్తున్నారు. గౌరవప్రదమైన అధికారిగా ఉంటూ ఆయనే నిబంధనలను పాటించకుండా వ్యవహరించడం పట్ల గతంలోని అనేక విమర్శలు ఎదురైన ఇప్పటికీ ఉన్నతాధికారులు విచారణ పేరుతో నేడు రేపు అంటూ నాన్చుడు ధోరణిలో వెళ్లడం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. స్పష్టమైన ఆధారాలు ఉన్న విచారణ పై విచారణ జరిపించడం ఏమిటో, అసలు మిగతా 2లో









# అభివృద్ధికి సోపానాలు

# గుంతలు లేని రహదారులు

- అన్నమయ్య జిల్లాలో రూ 14.65కోట్లతో... 1444 కిమీ మేర రహదారులలో గుంతలు పూడ్చడానికి నవంబరు 2న శ్రీకారం
- మొదటి విడతలో... రూ.5.82 కోట్లతో 494 కిమీలలో గుంతలు లేని రహదారుల పనులు పూర్తి
- రూ.8.36 కోట్లతో 868 కిమీల మేర శరవేగంగా సాగుతున్న రెండో విడతలో చేపట్టిన పనులు
- జిల్లాలో రూ.1.52 కోట్లతో 1658 కిమీల మేర రోడ్డుకు ఇరువైపులా ఉన్న జంగిల్ తొలగింపు పనులు మంజూరు.



వివరాలు 2లో



# తెదేపాకు మూలస్తంభంగా ఆర్.జె. వెంకటేష్

### - ఎమ్మెల్యే షాజహాన్ బాషా కు పూర్తి సహకారం

### - పార్టీ నాయకుల,కార్యకర్తల ప్రశంసలు అందుకుంటున్న వైనం



**మదనపల్లె, మేజర్ న్యూస్:** మదనపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ మూలస్తంభంగా నిలుస్తున్నారు. ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషాకి అన్ని అంశాలలో సంపూర్ణ సహకారం అందిస్తున్నారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో వారి వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తూ,టిడిపిని బలోపేతం చేయడంలో సఫలీకృతులయ్యారు. పెద్దిరెడ్డి కుటుంబంపై విమర్శలు చేయాలంటే భయపడే ఆ రోజుల్లో నిర్భయంగా వారి లోపాలను ఎత్తి చూపిన ఏకైక నాయకుడు ఆర్.జె.వెంకటేష్ అనడం లో అతిశయోక్తి లేదు.ఎన్ని అక్రమ కేసులు, బెదిరింపులు ఎదురైనా ధీటుగా ఎదుర్కొ న్నారు. ముఖ్యంగా వైకాపా వైఫల్యాలను ఎత్తిచూపుతున్నాడనే ఉద్దేశంతో అమెరికాలో పర్యటనలో ఉన్నా అక్రమ కేసులు బనాయించడం,తన పొలాలకు, తోటకు వెళ్లే దారులు మూసేసి అనేక ఇబ్బందులకు గురిచేశారు.ఇన్ని కుట్రలు చేసినప్పటికీ ఆయన చెక్కుచెదరలేదు.పార్టీ ఆదేశాల మేరకు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మదనపల్లి నియోజకవర్గంలోని మూడు మండలాల్లో పార్టీ కార్యక్రమాలను చురుగ్గా నిర్వహించి తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారు.అంతేకాకుండా వైకాపా పాలనలో మదనపల్లి పట్టణ,నియోజకవర్గం సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని కృషి చేశారు.మరి ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా తరపున నిర్విరామంగా ప్రచారం నిర్వహించి ఆయన గెలుపులో కీలక భూమిక పోషించారు.పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది మంచి ప్రభుత్వం,రెవెన్యూ సదస్సులు మిగతా 2లో

# కాంట్రాక్టుల పాలిట వరంలా మారిన ఉచిత ఇసుక

### -ఇసుకను దోచేస్తున్న కాంట్రాక్టర్లు -ఉచిత ఇసుకపై నిఘా ఎక్కడ..?

**నందలూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఇంటి నిర్మాణాలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఉండాలని ఇసుకను ఉచితం గా ప్రకటించడం జరిగింది. ఉచిత ఇసుక కాంట్రాక్టర్లు పాలిట వరంగా మారింది. ఇసుక రవాణాలో తమ చేతివాటాన్ని చూపుతున్నారు అనడంలో సందేహం లేదు. కాంట్రాక్టు పనులు చేసే వారు ఇసుకను తప్పనిసరిగా క్వారీల నుండి కొని పనులను చేసుకోవాలి, అలా కాక మండలంలో జరుగుతున్న కాంట్రాక్టు పనులకు కావలసిన ఇసుకను చెయ్యేరు నది నుండి ఒక పైసా కూడా చెల్లించకుండా తరలించడానికి చూసి స్థానికులు అవాకు అవు తున్నారు. పేద ప్రజల కోసం కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుకను ప్రకటిస్తే అది లక్షలు పోసి కాంట్రాక్టులు చేసే వారికి మిగతా 2లో





## ఐదు మండలాల్లో శరవేగంగా అభివృద్ధి పనులు

**-ప్రభుత్వవిప్ అరవశ్రీధర్, కుడా చైర్మన్ ముక్క రూపానందరెడ్డి**

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:**రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సహకారంతో టీడీపీ ఇంచార్జి కుడా చైర్మన్ ముక్క రూపానందరెడ్డి మరియు ఎం యల్ ఎ, ప్రభుత్వవిప్ అరవశ్రీధర్ మరియు యవనాయకుడు ముక్క సాయివికాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇతర లీడర్ల సూచనలతో ఐదు మండలాలలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి కోడూరు నుంచి చిట్వేల్ డబుల్ లైన్ రోడ్ ప్రతి పంచాయతీ లో సీసీ రోడ్స్ మెటల్ రోడ్స్ స్ట్రీట్ లైట్స్ సీఎం ఆర్ యఫ్ ఫండ్ ముఖ్యంగా నిరుపేదలకు ముక్క ఫౌండేషన్ తరపున ఆర్థికసహాయంతో ఎన్నో కుటుంబాలకు సహాయం చేసి ఆదుకుంటున్నారు అలాగే పుల్లంపేట నుంచి కుక్కలదొడ్డి వరకు హైవే రోడ్డు మరమ్మతులకు టెండర్లు కుడా అవినాయి గత ముడునెలలుగా వర్షాల వలన లేట్ అవినాయి టీడీపీ ఇన్చార్జి ఎం యల్ ఏ అధికారులతో మాట్లాడినారు సంక్రాతికి రోడ్ మరమ్మతులు కంప్లిట్ చేయాలనీ ఆదేశించడం జరిగినది అలాగే రెవిన్యూ సదస్సులలో వచ్చిన అర్జెలనుకూడా పరిష్కరించాలని ఆదేశించారు నియోజకవర్గం అభివృద్ధికి సహరిస్తున్న యన్డిఏ కూటమి నాయకులకు ప్రజలకు అందరికి కృతజ్ఞతలు.

# పీలేరు సర్పంచ్ డాక్టర్ హబీబ్ భాషా రిట్ పిటిషన్ రద్దు చేసిన హైకోర్టు



**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పీలేరు గ్రామపంచాయతీ సర్పంచ్ డాక్టర్ హబీబ్ భాషా హైకోర్టులో వేసిన రిట్ పిటిషన్ రద్దు చేసింది. వివరాలు ఇలా ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 2021లో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఇందులో భాగంగా పీలేరు గ్రామపంచాయతీ సర్పంచ్ గా డాక్టర్ హబీబ్ భాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మూడు సంవత్సరాల పాటు సర్పంచ్ గా విధులను నిర్వహించారు. అప్పట్లో పంచాయితీ కార్యదర్శులుగా వరప్రసాద్ రెడ్డి ప్రసాద్ రెడ్డి సర్పంచ్ ఏకమై పంచాయతీ నిధులను సుమారుకోటి రూపాయలు దిగమింగారు. సర్పంచ్ హబీబ్ భాష కొన్ని నెలలపాటు సెలవు పెట్టి ఉప సర్పంచ్ గా ఉన్న షేక్ జినత్ షఫీ ని సర్పంచిగా పెట్టారు. జీనత్ షఫీ పాలనలో గఫూర్ సాహెబ్ పంచాయతీ కార్యదర్శిగా ఉన్నారు. ఇతను కూడా జిన్నత్ షఫీతో కలిసి నిధులను దుర్వినియోగం చేశారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రస్తుత పీలేరు శాసనసభ్యుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ల ఆదేశానుసారం ఏడు మంది ఆడిట్ అధికారులు 20 రోజులు పాటు పంచాయతీ కార్యాలయంలో ఉంటూ రికార్డులు తనిఖీ చేసి నిధులు దుర్వినియోగం నిజమేనని తేల్చి చెప్పారు. ముగ్గురు కార్యదర్శులను పంచాయతీరాజ్ శాఖ అధికారులు సస్పెండ్ చేశారు. డాక్టర్ హబీబ్ భాషా చెక్ డ్రాయింగ్ పవర్ ను రద్దు చేశారు. దీనిపై పూర్వ ఫలాలు విచారించకుండా నా చెక్ డ్రాయింగ్ పవర్ ను రద్దు చేశారని రాష్ట్ర గ్రామీణ పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ కార్యదర్శి పై, అన్నమయ్య జిల్లా కలెక్టర్ పైన జిల్లా పంచాయతీ అధికారి పైన, మదనపల్లి డివిజన్ పంచాయతీ అధికారిపై , పీలేరు పంచాయతీ కార్యదర్శిపై పిటిషన్ వేశారు. పిటిషన్ నెంబర్ 21474/2024 గా ఉన్నది. నాకు చెక్ డ్రాయింగ్ పవర్ రద్దు చేయడం ఆర్టికల్ 226 క్రింద రాజ్యాంగ విరుద్ధమని ఆయన పిటిషన్ లో పేర్కొన్నారు. అయితే ధర్మాసనం పంచాయతీరాజ్ గ్రామీణ రాష్ట్ర కార్యదర్శి జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారి నివేదికల ఆధారంగా 11/12/2024 వ తేదీన డాక్టర్ హబీబ్ భాషా పిటిషన్ ను హైకోర్టు రద్దు చేసింది.

## ప్రభుత్వ భూములను ఆక్రమించిన భూ బకాసురులు

**మొదటి పేజీ తరువాయి....** ఈ విషయమై తాసిల్దార్‌కు, ఆర్డీవోకు ఎన్నిసార్లు ఫిర్యాదుచేసిన, అర్జీ ఇచ్చిన పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. ప్రభుత్వ భూములను భూ బకాసురులు ఈ విధంగా అమ్ముకుంటూ పోతూ ఉంటే రెవెన్యూ అధికారులు వారికి వత్తాసు పలుకుతున్నారని ఆయన అన్నారు. తొందర్లో ఈ విషయమై జిల్లా కలెక్టర్ ను కలిసి, తర్వాత రెవెన్యూ మినిస్టర్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ స్థలాలలో ప్రభుత్వ సూచిక బోర్డులు నాటాలని ఆయన కోరారు.

## నాన్చుడే...నాన్చుడు

**మొదటి పేజీ తరువాయి....**ఆ అధికారి పట్ల కొంతమంది అంత ప్రేమ ఎందుకు చూపిస్తున్నారో అర్థం కాని పరిస్థితి ఎలా తయారయింది. మరి తిమ్మసముద్రంలో జరిగిన విధంగానే మిగిలిన చోట్ల కూడా నిబంధనలతో అవసరం లేదు అనుకునేలా ఉంటే మరి ఎందుకు నోటిఫికేషన్ లో అన్ని నిబంధనలో పొందుపరిచారో ఉన్నతాధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా త్వరిత గతిన విచారణ జరిపి సదరు అధికారిపై నిష్పక్షపాత విచారణ జరిపి తప్పు ఉంటే చర్యలు తీసుకోవడం లేదా తప్పు లేదని స్పష్టం చేయడం ఏదో ఒకటి చేయాలని, అలా కాకుండా కావాలని సమస్యను పక్కదారి పట్టించేలా వ్యవహరించడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## కాంట్రాక్టుల పాలిట వరంలా మారిన ఉచిత ఇసుక

**మొదటి పేజీ తరువాయి....**వరంలా మారింది అని చెవులు కోరుకుంటున్నారు. కాంట్రాక్టు తీసుకొన్న వారికి జోబీలు నిండెల ఈ ఇసుక ఉపయోగపడుతుందని అంటున్నారు. ఉచిత ఇసుక అనేదానికి నిబంధన లేకపోవడంతో ఇష్టం వచ్చిన చోట కావలసినంత ఇసుకను చేయ్యేరు నుండి రాత్రనకా పగలనకా ట్రాక్టర్లు తో, ట్రిప్పర్ లతో తీసుకుపోవడం జరుగుతుంది. నిఘా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనేది మండల ప్రజల ఆరోపణ. టంగుటూరు గ్రామంలో ఇసుక ఇసుక క్వారీ ఏర్పాటుకు లక్షల చెల్లించి కాంట్రాక్టు దక్కించుకున్న వారు బిత్తర చూపులు చూసుకుంటూ ఉండిపోవడం తప్ప చేసేది ఏమీ లేదన్న యజమాన్యం వారు అంటున్నారు. ఏదైనా ఒక టాక్టర్ను ఆపి ఇసుక ప్రశ్నించగా.. ఇంటికి ఉచిత ఇసుక ఎక్కడినుండి అన్న తీసుకువెళ్లొచ్చు అని సమాధానంతో వారినోరు మూపిస్తున్నారు. ఇసుక పాలసీ కి సంబంధించి ఏర్పాటు చేసిన నిఘా అధికారులు ఈ అక్రమ రవాణాను ఆపకపోతే రాబోవు రోజుల్లో చెయ్యేరు ఆనవాళ్లు కూడా లేకుండా ఇసుకను ఖాళీచేసిన ఆశ్చర్యపోవలసిన పనిలేదు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు ఇసుక తీసుకెళ్లే వారిని తనిఖీలు చేసి సరైన మార్గాన వెళుతుందా లేక అక్రమదారుల వెళ్తుందా అన్నదానిపై దృష్టి సాధించాలని ప్రజల కోరుకుంటున్నారు. వేచి చూడాలి అధికారులు తమ నిఘా నేత్రం తో కట్టడి చేస్తారో లేక మనకు పట్టదు అన్న రీతిలో వదిలేస్తారు చూడాలి.

## తెదేపాకు మూలస్తంభంగా ఆర్.జె.వెంకటేష్

**మొదటి పేజీ తరువాయి....**విజయవంతం కావడంలో ఎమ్మెల్యేకి ఆర్.జెకి చేదోడు,వాదోడుగా నిలిచారు.ఇకపోతే నిమ్మనపల్లి సర్కిల్ నందు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి తన వంతు విరాళం రూ.లక్ష అందజేసి పార్టీ నాయకులు,కార్యకర్తల ప్రశంసలు అందుకున్నారు.విజనరీ లీడర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,యువ మంత్రి నారా లోకేష్ అడుగుజాడల్లో నడుస్తూ మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాలతో తన బాధ్యతలను సమర్ధవంతంగా



నిర్వహిస్తున్నారు.పార్టీ నాయకులు కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఆదుకునే మనస్తత్వం ఆయన ప్రత్యేకత.ఎటువంటి పదవులు ఆశించకుండా పార్టీ శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేస్తున్న ఆర్.జె.వెంకటేష్ కృషిని గుర్తిస్తూ మంచి నామినేటెడ్ పదవి కేటాయిస్తే బాగుంటుందని పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరుకుంటున్నారు. నియోజకవర్గం, జిల్లా,పార్లమెంట్,రాష్ట్రస్థాయి తెలుగుదేశం నాయకులతో మంచి సత్సంబంధాలు ఉన్న అటువంటి వ్యక్తికి ఏ పదవి అప్పగించినా వన్నె తీసుకొస్తారని స్పష్టం చేశారు.ఆయన కష్టానికి త్వరలోనే ఎమ్మెల్యే షాజహాన్ బాషా అండదండలతో తగిన ప్రతిఫలం లభిస్తుందని ఆకాంక్షిద్దాం.

# అభివృద్ధి సోపానాలు... గుంతలు లేని రహదారులు...

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**

రాష్ట్రంలో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో వున్న రోడ్లన్నింటినీ... వచ్చే సంక్రాంతి నాటికి గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దడానికి రూ. 860 కోట్ల అంచనాతో “గుంతల రహిత రోడ్లు” కీలక కార్యక్రమాన్ని 2024 నవంబరు 2న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రోడ్లపై గుంతలు పూడ్చి, రహదారులను మరమ్మతు చేయడం లక్ష్యం. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లాలో నవంబరు 2న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి లు సంబేపల్లి మండలంలో గుంతల రహిత రోడ్లు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. నియోజకవర్గాలలో ఆయా ప్రాంత ప్రజా ప్రతినిధులతో గుంతల రహిత రోడ్లు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

**జిల్లాలో 1444 కిమీ మేర గుంతలు పూడ్చుడానికి రూ 14.65 కోట్ల నిధులు మంజూరు:-**

అన్నమయ్య జిల్లాలో మొత్తం 2,722 కిమీల నిడివిగల రోడ్లు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాల మేరకు.. రోడ్లు భవనాల శాఖ జిల్లానందలి రహదారులన్నిటినీ పరిశీలించి సుమారు 1444 కిలోమీటర్ల మేర గుంతలు గలిగిన రోడ్లను గుర్తించడమైనది. వీటిని పూడ్చుడానికి రూ.14.65కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం రెండు విడతలుగా నిధులు మంజూరు చేసింది. జనవరి 31వ తేదీ లోగా జిల్లాలో చేపట్టిన పనులను పూర్తి చేయడానికి రహదారులు భవనాల శాఖ ప్రణాళికా బద్ధంగా కార్యాచరణ చేపట్టడం జరిగింది.

### రోడ్లు, మౌలిక వసతుల కల్పన కోసం కూటమి ప్రభుత్వం కృషి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్ అండ్ బి కాంట్రాక్టర్ లకు చెల్లించాల్సి వున్న రూ.1061 కోట్ల బిల్లుల బకాయిలు చెల్లించడంతో పాటు రోడ్ల మరమ్మత్తులకు రూ.860 కోట్లు మంజూరు చేయడం ద్వారా ముఖ్యమంత్రి గారు ఆర్ అండ్ బి శాఖ తలెత్తుకునేలా చేశారు. గత ఐదేళ్లలో రోడ్లను నిర్లక్ష్యం చేయడం వల్ల రాష్ట్రంలోని రోడ్లన్నీ అధ్వాన్న రహదారులుగా తయారయ్యాయి. యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు పూర్తి చేసి రెండు నెలల్లో గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దే బాధ్యత రోడ్లు భవనాల శాఖపై పెట్టారు. రోడ్లు నాగరికతకు చిహ్నమని... రోడ్లు బాగుంటేనే పరిశ్రమలు రావడంతో పాటు అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. రాష్ట్రానికి మళ్లీ మంచి రోజులు వచ్చాయి. రాష్ట్రంలో రోడ్లు, మౌలిక వసతుల కల్పన కోసం కూటమి ప్రభుత్వం బృహత్ ప్రణాళికలు అమలు చేస్తోంది.

**-రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి**

**కార్యక్రమంలో చేపట్టే పనులు:**రోడ్లపై ఉన్న గుంతలను పూర్తిగా పూడ్చి, రహదారిని సమతలం చేయడం. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు అనుసరించి గుత్తేదారుల నియమించి సుమారు 494 కిలోమీటర్ల మేర రహదారులలో గుంతలు పూడ్చే పనిని పూర్తి చేయడమైనది. రెండవ విడతలో 836 కిమీల మేర గుంతలు పూడ్చుడానికి 63 పనులకు గాను రూ.8.83 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. ఈ పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియను పూర్తి చేసి పనులను ప్రారంభించారు. ఇందులో భాగంగా 2024 నవంబర్ 28వ తేదీన రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మాత్యులు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి అన్నమయ్య జిల్లా పర్యటన సందర్భంగా గుంతల రహిత రోడ్ల ప్రగతిపై ఆర్ అండ్‌బి శాఖ అధికారులతో సమీక్షించి ప్రగతి సాధనకు దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఎప్పటికప్పుడు పనుల పూర్తికి అధికారులతో పర్యవేక్షణ చేశారు. ఈ ఫలితంగా మొదటి విడతలో చేపట్టిన పనులన్నీ పూర్తికాగా రెండో విడతలో చేపట్టిన పనులు కూడా ఈ మాసాంతం నాటికి శరవేగంగా పూర్తి చేసేందుకు అధికారులు శాయశక్తుల కృషి చేస్తున్నారు.

### పనులన్నీ నాణ్యతగా పూర్తి చేస్తున్నారు

జిల్లాలో మొత్తంగా 1444 కిమీ మేర గుంతలు పూడ్చుడానికి 2024 నవంబరు నెలలో శ్రీకారం చుట్టాము. మొదటి విడతలో చేపట్టిన గుంతలు లేని రహదారుల పనులు పూర్తి కావడంతో పాటు రెండో దశలో చేపట్టిన పనులు కూడా ప్రగతిలో ఉన్నవి. ఈ పనులను అధికారులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతున్నది. సకాలంలో పనులను పూర్తి చేయాలని అధికారులు మరియు గుత్తేదారులను ఆదేశించడం జరిగింది. పనుల నాణ్యతలో ఎక్కడ రాజీపడరాదని సూచించాం.

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

### అభివృద్ధికి చిహ్నం రహదారులు

నవంబరు 2న రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గుంతల రహిత రోడ్ల కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. జిల్లాలో రహదారుల భద్రత కోసం గుంతలు పూడ్చుడానికి రూ. 14.65కోట్ల నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు. గతంలో రోడ్లు గుంతలు పడి ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఇకనుంచి వాహదారులు రోడ్ల పైన వెళ్లేటప్పుడు ప్రశాంతంగా వెళ్లేందుకు గుంతలు లేని రోడ్లు దోహదపడతాయి. మెరుగైన రోడ్ల వల్ల వాణిజ్యం మరియు పరిశ్రమలు వృద్ధి చెందుతాయి.

**రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

## సర్టిఫికెట్స్ పోయినవి

రామాపురం మండలం రాచపల్లి గ్రామం బాలిరెడ్డి గారిపల్లికి చెందిన మోపూరి సాయిప్రియ d/o ఓబుల్ రెడ్డికి చెందిన మార్క్స్ మెమో రామాపురం నుండి బాలిరెడ్డిగారి పల్లెకు ఆటోలో పోవుచుండగా మార్గమధ్యంలో పోయినవి. ఎవరికైనా దొరికినచో అందవ్వగలరని మనవి.
ఇట్లు: సాయిప్రియ 8008030807

# విశ్వంలో డ్రోన్ టెక్నాలజీ అవకాశాలు,సవాళ్లపై అవగాహన సదస్సు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** కురబలకోట మండలం,అంగళ్లు వద్ద గల విశ్వం ఇంజనీరింగ్ కళాశాల నందు,విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ విభాగం డీన్ డాక్టర్ బి.డి.వెంకటరమణారెడ్డి మరియు అసోసియేటెడ్ డీన్ డాక్టర్ హేమకుమార్ కలసి డ్రోన్ టెక్నాలజీలో అవకాశాలు సవాళ్లు అనే అంశంపై సోమవారం అవగాహన సదస్సు విద్యార్థుల కోసం ఏర్పాటు చేశారు.డాక్టర్ ఏటి కిషోర్ డైరెక్టర్ దావంతగిరి డ్రోన్ పైలట్ అకాడమీ నుండి వచ్చి విశ్వం ఇంజనీరింగ్ కళాశాల నందు మూడో సంవత్సరం నాలుగవ సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు వివిధ రకాల డ్రోన్లు మరియు వాటి ఉపయోగాల గురించి క్లుప్తంగా వివరించారు.సాధారణంగా వాడే డ్రోన్లు హెచ్ఎపిఎస్ ,మాప్స్ లాప్స్‌గా ఉన్నాయని తెలియజేశారు .సుదూర ప్రాంతాలకు వాడే డ్రోన్లు హాలె,మేల్ లలేగా ఉన్నాయి.వీటి టెక్నాలజీలని ఉపయోగిం చుకొని విద్యుత్ రంగం వ్యవ సాయ రంగం నందు వీటి ఉపయోగం మరీ ఎక్కువగా అవసరమైందని తెలియజేశారు.డాక్టర్ ఏటీ కిషోర్ విద్యార్థులను ఉద్దేశించి ఇంకా వివిధ రకాల ఉపయోగాలు డ్రోన్ టెక్నాలజీస్ అవసరమని తెలియజేశారు.ఈ కొత్త డ్రోన్ టెక్నాలజీని ఇంకా అభివృద్ధి చేయడం బాధ్యత ఇప్పుడు ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థుల దేనిని తెలియజేశారు.ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి ఈ కార్యక్రమం నందు పాల్గొని విద్యార్థులు ఇలాంటి టెక్నాలజీలని ఉపయోగించి రాబోయేభవిష్యత్తునందుఉపయోగపడేడ్రోన్లుతయారు చేయాలని సూచించారు.


## కోడి పందెం నిర్వహిస్తే నేరుగా జైలుకే... ఎస్సైచిన్న రెడ్డప్ప



**కె.విపల్లి మేజర్‌న్యూస్ :** పీలేరు నియోజకవర్గంలో కోడి పందేలు నిర్వహిస్తే ఆకస్మిక దాడులు జరిపి కోళ్ల పందెం నిర్వహిస్తున్న వారిని నేరుగా జైలుకు పంపుతామని ఎస్సై చిన్న రెడ్డప్ప సోమవారం తెలిపారు. మండలంలోని జిల్లెల్ల మంద గాలి వారి పల్లి , నూతన కాలువ, వగళ్ళ , అడివి పల్లి, మారెళ్ళ, బండి వడ్డిపల్లి, ఎంవి పల్లి, తీతగుంటపల్లి, చుట్టుపక్కల గ్రామాలలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని జరుపుతున్నట్లు తనకు సమాచారం అందిందని తాను తన సిబ్బందితో కలిసి పదో తేదీ నుండి ఐదు రోజులు పాటు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తామని దీనికి తోడు నాటు సారా తయారీ స్థావరాలపై దాడులు జరుపుతామని , నాటు సారా తయారీ చట్టరీతే నేరమని తెలిసిన తాండ గ్రామాలలో విచ్చలవిడిగా నాటు సారా తయారీ జరుగుతున్న విషయం కూడా తనకు తెలుసునని కావాలని వీలైనంతవరకు నాటు సారా తయారీ మానుకోవాలని ఎస్సై చిన్న రెడ్డెప్ప తెలిపారు.

# రాజంపేటలో పట్టపగలే చోరీ

– 15 తులాల బంగారు చోరీ



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** రాజంపేట పట్టణంలో ని సాయి నగర్‌లో పట్టపగలే దొంగలు చేరబడి ఇంటి తలుపులు పగల గొట్టి 15 తులాల బంగారం, నగదు చోరీ చేశారు. వివరాల లోకి వెళ్తే... ప్రభుత్వ ఉపాధ్యా యులుగా పని చేసుకుంటున్న నాగరాజు, లక్ష్మిలు సోమవారం ఉదయం వృత్తి రీత్యా పాఠశా లలకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చేలోపు ఇంటి తలుపులు పగలగొట్టి ఉండడం గమనించారు. పడక గదిలో ఉన్న బీరువాను పగలగొట్టి అందులో ఉన్న వస్తువులను చిందరవంతర చేసి 15 తులాల బంగారం, నగదు చోరీ అయినట్లు గుర్తించారు. సమాచారాన్ని రాజంపేట మన్నూరు పోలీసులకు తెలిపారు. సీఐ మహమ్మద్ అలీ, హెడ్ కానిస్టేబుల్ నందకుమార్, సిబ్బంది ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



## జిల్లా ఎస్పీని కలిసిన చమర్తి సురేష్ రాజు



**రాయచోటి,మేజర్ న్యూస్ :** సోమవారంఅన్నమయ్య జిల్లా రాయచోటి జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ని డీఐజీకోయా ప్రవీణ్ కుమార్ సూచనల మేరకు మర్యాదపూర్వకంగా రాజంపేట మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్, మదనపల్లె సమన్వయకర్త చమర్తి సురేష్ రాజు కలిశారు.ఈ సందర్భంగా ఎస్పీని కలిసి పలు విషయాలపై ఆయన చర్చించినట్లు తెలియజేశారు.

# దళిత నియోజకవర్గంలో దళితులకు పదవులు రావా? ఇవ్వరా?

**రైల్వే కోడూరు(రూరల్) మేజర్‌న్యూస్ :** దళిత నియోజకవర్గం అయినా రైల్వే కోడూరులో వైసీపీ పార్టీకి ఎంతో అండదండగా ఉన్న దళితులు గిరిజనులు ఆ పార్టీని ఎప్పటినుంచో అంటు పెట్టుకొని ఉన్న నేపథ్యంలో దళితులకు గిరిజనులకు ఎవరికి ఈమధ్య ప్రకటించిన పదవుల్లో మొండిచెయ్యి చూపించారని నియోజకవర్గంలోని దళితులు గిరిజనులు ఆవేదనతో చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు నుంచి దళితులు గిరిజనులు, యానాదులు ఎంతోమంది ఆయన వెంట ఉన్నారని అయితే ఆయన కుమారుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ పెట్టినప్పటి నుండి అదే క్యాడర్ మొత్తం తన కుమారుడు పెట్టిన పార్టీలోనేమమేకమయ్యారు. అయితే రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఇటీవల ప్రకటించిన పదవుల్లో ఎవ్వరికే గాని పదవులు రాకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుందని స్థానిక వైసిపి పార్టీ వర్గాలలో చర్చలురేకెత్తిస్తున్నారు.ముఖ్యంగా రైల్వే కోడూరులో వైసీపీకికంచుకోటగాఉన్నమాల మాదిగలు ఎరికలు యానాదులు ఎంతోమంది ఉన్న ఇక్కడ మాత్రం కరివేపాకుమాదిరిగావాడుకొని వదిలేయడం పరిపాటిమారిపోయిందనిపార్టీలోచర్చలు జరుగుతున్నాయి.అయితే కొంతమంది పార్టీ వీరాభిమానులు పూర్తిస్థాయిలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీకి చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది.

# ప్రధానమంత్రి పథకాలను సద్వినియోగం చేసుకోండి : కె కె చౌదరి

**రైల్వే కోడూరు(రూరల్) మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని గ్రామీణ ఉద్యోగ మహా విద్యాలయ కార్యాలయం నందు ఆంధ్ర ప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కేకే చౌదరి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు పీఎంఈ జిపి ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం ద్వారా మంజూరు అవుతున్న పథకాలను, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఖాది, గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కేకే చౌదరి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం మంగళగిరి కార్యాలయంలో ప్రత్యేక సంబంధిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో ఖాదీ గ్రామీణ పరిశ్రమలు అందరికీ అందుబాటులో ఉండే విధంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కేకే చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విజయరాఘవ నాయక్ రవికుమార్, రమేష్ బాబు, వెంకటేశ్వరరావు, శ్రావణ్, గురవయ్య, మానసాలు తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్యం లోపంతో అంటువ్యాధుల బారినపడుతున్నాం

– సచివాలయం వద్ద సిటిఎం –2 గ్రామస్తుల నిరసన





**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పారిశుద్ధ్యం లోపించి అంటువ్యాధుల బారిన పడుతున్నామని సిటిఎం –2 గ్రామస్తుల స్థానిక గ్రామ సచివాలయం వద్ద సోమవారం నిరసన తెలిపారు.గ్రామస్తుల నిరసనకు టిడిపి నాయకులు రెడ్డి రాంప్రసాద్,చల్లా నరసింహులు,చల్లా శ్రీనివాసులు,మిట్టపల్లి రాజు,మిట్టపల్లి భాను,నరసింహులు,శంకర్ రెడ్డిలు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ వేతనాలు ఇవ్వడం లేదని పంచాయతీ కార్మికులు విధులకు గైర్హాజరు కావడంతో చెత్తాచెదారం పేరుకుపోయి,దోమలు విపరీతంగా ప్రబలుతున్నాయన్నారు.అసలే చలికాలం ఆపై పారిశుద్ధ్య లోపంతో అంటువ్యాధుల బారిన పడుతున్నామని వాపోయారు.దీనిపై సచివాలయ సిబ్బందిని వారు వివరణ కోరగా స్థానిక సర్పంచ్ తమకు సహకరించని కారణంగా బిల్లులు పెట్టలేకపోతున్నామన్నారు.ఎంపిడిఓ సైతం తాము పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించేందుకు ఇబ్బంది లేదని,ఇందుకు స్థానిక సర్పంచ్ సహకారం తప్పనిసరిగా ఉండాలన్నారు.కావున సర్పంచ్ వెంటనే స్పందించి పంచాయతీ కార్మికులకు వేతనాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని,తద్వారా ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

## గోవింద మాలభక్తులకు తినుబండారాలు పంపిణీ

– చేనేత నాయకులు పురుం సహదేవ వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** గోవింద మాల ధరించి తిరుమలకు పాదయాత్రగా వెళ్తున్న గోవింద మాల భక్తులకు మదనపల్లి నుంచి చింతపర్తి వరకు 30 కిలోమీటర్ల పొడవున చేనేత నాయకులు పురం సహదేవ తినుబండారాలు పంపిణీ చేశారు.సోమవారం స్థానిక నీరుగట్టువారి పల్లె,చౌడేశ్వరి ఆలయం మీదుగా తిరుమలలో వెలసిన కలియుగ ఆరాధ్య దైవం శ్రీవారి ఉత్తరద్వార దర్శనం కోసం పాదయాత్రగా వెళ్తున్న వారికి దారి పొడవున బిస్కెట్ ప్యాకెట్లను పంపిణి చేశారు.ఇందులో భాగంగా వీవర్స్ కాలనీకి చెందిన శేఖర్,ఆటో మల్లి,బాలు,కృష్ణయ్యలతో కలసి పురం సహదేవ మదనపల్లి,సిటియం,వాల్మీకిపురం,చింతపర్తి వరకు ముప్పై కిలోమీటర్లు పొడవున శ్రీవారి దర్శనం కోసం వెళ్తున్న భక్తులకు దారి పొడవున తిను బండారాలు పంపిణి చేస్తూ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిపై భక్తిని చాటుకున్నారు. ఉత్తర ద్వారదర్శనంతో భక్తులకు ఎంతో పుణ్యం లభిస్తుందన్నారు.అలాగే శ్రీవారి ఆశీస్సులు వారికి మెండుగా ఉంటూ స్వామి వారి దర్శనం చేసుకోవాలని ఆకాంక్షించారు.


## సంక్రాంతి సందర్భంగా విద్యుత్ దీపాల మరమ్మతులు



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండుగ రాబోతున్న సందర్భంగా పుల్లంపేట పంచాయతీ నందు విద్యుత్ దీపాల మరమ్మతులను పంచాయతీ అధికారులు చేపట్టారు. గ్రామ సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో కొత్త ఎల్ ఈడి వీధి దీపములు చెడి పోయిన వీధి దీపములు మరమ్మత్తులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ పంచా యతీలో పారిశుధ్య, మౌలిక వసతులను మెరుగు పరుస్తున్నామని, మన పంచాయతీకి సంక్రాంతికి వచ్చే ప్రతి ఒక్కరికి ఇటు వంటి ఇబ్బందులు లేకుండా పంచాయతీ తరపున స్వాగతం పలుకుతున్నామని, ఈ సంక్రాంతికి పుల్లంపేట పంచా యతీలో ఉన్న ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం నందు పంచాయతీ కార్యదర్శి ముత్తయ్య మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## దేశంలోని పీఠాధిపతులు ఒకే వేదికపైకి రావడం అద్భుత దృశ్యం

– శ్రీశ్రీశ్రీ పగడాల లక్ష్మీపతి స్వామి హర్షం



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** దేశంలోని పీఠాధిపతులు విజయవాడలోని కేసరిపల్లె వద్ద జరిగిన హైందవ శంఖారావ సభ వేదికపై చూడడం అద్భుత దృశ్యమని బి.కొత్తకోట మండలం,బీరంగి పంచాయతీ,గూగూటికోనలో వెలసిన బండెన్న స్వామి ఆలయ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పగడాల లక్ష్మీపతి స్వామి అభివర్ణించారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షణ,హిందూ ఆలయాల రక్షణ బాధ్యత హిందువులకు అప్పగించాలనే ఉద్దేశంతో జరిగిన ఈ శంఖారావసభ నభూతో న భవిష్యత్తు అన్న రీతిలో జరిగిందన్నారు.సభా ప్రాంగణం మొత్తం కాషాయంతో కళకళలాడిందన్నారు.మరీ ముఖ్యంగా శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి,రాధామనోహర్ దాస్ వంటి అగ్రపీఠాధిపతులను కలుసుకోవడం తన పూర్వజన్మ సుకృతమన్నారు.హైందవ ధర్మ పరిరక్షణ కోసం వారు తమ బోధనలతో హిందువులను ఉత్తేజపరుస్తున్నారన్నారు.మున్ముందు వారు అడుగుజాడల్లో నడుస్తానని ఆయన స్పష్టం చేశారు.

## నేడు అంజనేయస్వామి గుడి దగ్గర రెవిన్యూ సదస్సు

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** నేడు పుల్లంపేట మండలం ఎస్సార్ పాలెం రెవెన్యూ గ్రామానికి సంబంధించి పాలెం ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద రెవిన్యూ సదస్సు నిర్వహించబడుతుందని పుల్లంపేట తాహసిల్దార్ అరవింద్ కిషోర్ తెలియజేశారు. కావున ఎస్సార్ పాలెం రెవిన్యూ కు సంబంధించి రెవెన్యూ సమస్యలు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని మంగళవారం నాడు జరిగే రెవిన్యూ సదస్సులో అర్జీల రూపంలో తమ సమస్యలను తెలియజేసుకోవచ్చు అని ఆయన తెలియజేశారు.

## తిరుగుడుపల్లిలో సొంత నిధులతో నిర్మిస్తున్న 80వ దేవాలయాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల



**రైల్వే కోడూరు(రూరల్) మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు నియోజకవర్గం ఓబుల వారిపల్లి మండలం వై.కోట గ్రామపంచా యతీ తిరుగుడుపల్లి హరిజనవాడలో గ్రామస్తులు కోరిక మేరకు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు తన సొంత నిధులతో నూతనంగా నిర్మిస్తున్న 80వ దేవాలయాన్ని ఆదివారం సందర్శించి జరుగుతున్న పనులు నిర్మాణాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా దేవాలయం నిర్మిస్తున్న కార్మికులుతో మాట్లాడి త్వరితగతిన దేవాలయ నిర్మాణాన్ని పూర్తిచేయాలని ఆయన వారికి సూచించారు.పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులుపాల్గొన్నారు.

## బలిమి సుబలక్ష్మి పార్టీవ దేహానికి నివాళులర్పించిన గోశాల దేవి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండల బలిమి సుబలక్ష్మి పార్టీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ,కాంగ్రెస్ పార్టీ రైల్వేకోడూరు నియోజకవర్గ ఇన్చార్జి గోశాల దేవి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు ఎన్ శాంతయ్య వారి మరణం కుటుంబానికి తీరని లోటని వారికి ఆత్మ శాంతి కలగాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నాం, వారి కుటుంబ సభ్యులకు బంధుమిత్రులకు ఆ దేవుడు మనోధైర్యం కల్పించాలి కోరారు.

## మిట్స్ విద్యార్థులకు హెచ్.డి.ఎఫ్.సి స్కాలర్షిప్స్

– ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్‌సైన్స్‌నందు ఎం.సి.ఏ చదువుతున్న విద్యార్థులకు పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల కోసం (హెచ్.డి.ఎఫ్.సి) బ్యాంక్ పరివర్తన్ యొక్క (ఈసిఎస్ఎస్) ప్రోగ్రామ్ మెరిట్–కమ్–నీడ్ బేస్డ్ స్కాలర్షిప్స్ అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.దొడ్ల దీప్తి,నాదెండ్ల గిరి, బి.సహిత కంసల సంధ్యారాణిలకు ఈ స్కాలర్షిప్స్ లభించినట్లు వీరికి ఒక్కక్కరికి 35000 వేల రూపాయలు అందజేసినట్లు ఆయన అన్నారు. విద్యార్థుల ప్రతిభని పరిగణలోకి తీసుకొని ఈ స్కాలర్షిప్స్ అందజేసినట్లు ఎంపికైన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,మౌలాలి తదితరులు అభినందనలు తెలియజేశారు.

## హెల్పింగ్ మైండ్స్ సేవలను ప్రశంసించిన టమాటో మండి యజమానులు

– క్రికెట్ టోర్నీని పురస్కరించుకొని బృందానికి ఘనసన్మానం




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** స్థానిక మదనపల్లి బీటీ కళాశాల మైదానంలో సుకుమార్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఎస్.ఎం.బి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.మదనపల్లి పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో హెల్పింగ్ మైండ్స్ సేవలను అభినందిస్తూ సంస్థ సభ్యులను పతకాలతో అభినందించి,సంస్థ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ ను దుశ్శాలువా కప్పి మొమెంటోతో సత్కరించారు.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ క్రీడలు మానసికంగా,దృడంగా ఉండటానికి దోహదపడతాయని,సుకుమార్ మెమోరియల్ టోర్నమెంటులో తమ సంస్థ సేవలను కొనియాడుతూ సన్మానించిన ఎస్.ఏం.బి టొమాటో మండి ఆర్గనైజింగ్ టీంకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ఎస్.ఏ.సమస్తాన్,తుంగ పృథ్విరాజ్, బావజాన్, అఖిల్,అల్తాఫ్,బాషా,హెల్పింగ్ మైండ్స్ బృందం పాల్గొన్నారు.

# ప్రతిభావంతుల్ని ప్రోత్సహించడమే లక్ష్యం

– విన్ డయాగ్నస్టిక్ ఎండి గాలివీటి వివేకానంద రెడ్డి



**వీరబల్లి, మేజర్ న్యూస్ :** క్రికెట్ ఆటలో ప్రతిభావంతుల్ని వెలుగులోకి తీసుకురావడమే లక్షంగా కడప లివిన్ డయోగ్నస్టిక్ ఎండి గాలివీటి వివేకానంద రెడ్డి పని చేస్తున్నారని విఆర్డియెస్ సురేంద్రారెడ్డి అన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు సుమారు పది లక్షలు వెచ్చించి సుందరమైన క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చేశారని,గత రెండు ఏళ్లుగా సంక్రాంతి పండుగ పురస్కరించుకొని గాలివీటి రామకృష్ణారెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నార న్నారు. మండల స్థాయిలో క్రికెట్ పోటీలు నిర్వహించడమే కాకుండా పెద్ద మొత్తంలో విజేతలకు ప్రథమ బహుమతి 50000రూపాయలు ద్వితీయ బహుమతి 30000 రూపాయలు బహుమతి అందచేయడం సంతోషకరమణి తెలిపారు. గత మూడు రోజులుగా హోరాహోరిగా క్రికెట్ టోర్నమెంట్ జరుగుతోందని ఫైనల్ మ్యాచ్ సంక్రాంతి రోజు విజేతలకు బహుమతులు అందచేస్తారని తెలిపారు.వివిధ వృత్తుల్లో పని చేసే వారి ప్రతిభను ప్రోత్సహించేందుకు వారిలో నూతన ఉత్సాహన్ని నింపేందుకు ఆట విడుపుగా టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఉద్యోగ రిత్యా పని ఒత్తిడికి గురుఅవుతున్న సందర్భంలో క్రీడలుమానసిక ఉల్లాసానికి ధోహదం చేస్తాయనితెలిపారు. కళాశాల గ్రౌండ్ మైదానం మరమ్మత్తులు చేపట్టిన వివేకానంద రెడ్డికి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్అజంతుల్లా,రఘు రామయ్య,భాస్కర్ అభినందనలు తెలిపారు.



## విలేకరిపై బెదిరింపులకు పాల్పడ్డ వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

డిఎస్పీకి ఫిర్యాదు చేసిన పాత్రికేయులు

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట10 టీవీ విలేకరి కూరాకు శ్రీనివాసుల పై ఫోన్లో బెదిరింపులకు పాల్పడ్డ పుల్లంపేట మండలం రామక్కపల్లెకు చెందిన సుబ్రహ్మణ్యం నాయుడు పై చర్యలు తీసుకోవాలని రాజంపేట డిఎస్పి సుధాకర్ కు జర్నలిస్టులు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ ఒక అధికారికి ప్రజాప్రతినిధికి జరిగిన విషయాన్ని వార్త రూపంలో ఇచ్చినందుకు ఎటువంటి సంబంధం లేని వ్యక్తి ఫోన్ చేసి బెదిరించడం మంచి పద్ధతి కాదని, అసలు సంఘటనతో అతనికి సంబంధమే లేదని కానీ ఫోన్ చేసి ఇష్టం వచ్చినట్లు మాట్లాడి బెదిరింపులకు దిగుతున్నారని, పాత్రికేయునిపై బెదిరింపులకుదిగినవ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



## ఉమ్మడి కడపజిల్లా జనసేనపార్టీ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రభుత్వ విప్, అరవ శ్రీధర్




**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** కడప నగరంలోని మయూర ఫంక్షన్ హాల్ నందు సుంకర శ్రీనివాస్ అధ్యక్షతన ఉమ్మడి కడపజిల్లా కార్యవర్గ సమావేశానికి విశిష్ఠ అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు సభ్యులు అరవ శ్రీధర్ , రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర , పది నియోజకవర్గ ఇన్చార్జిలు జిల్లా పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని,మార్చిలో జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం గడిచిన నీటి సంఘాల ఎన్నికలు, జరగవలసిన పిఎసిఎస్ ఎన్నికలు, మార్కెట్ కమిటీ చైర్మన్ ల నియామకాలు, ప్రతి అంశం మీద క్లుప్తంగా చర్చించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అధికరి కృష్ణ, గడేకుల రమణ,శివ, వంశీ, మురళి, ఈశ్వర్ రెడ్డి, నంద, సురేష్ బాబు, పగడాల వెంకటేష్, పగడాల చంద్రశేఖర్,గజ్జల సాయి, సిద్దు, వంశీ పాల్గొన్నారు.



## తేనెటీగల పరిశ్రమ - ప్రయోజనాలపై సర్టిఫికెట్ కోర్సు ముగింపు కార్యక్రమం



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల, పులివెందులలోని జువాలజీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో తేనెటీగల పరిశ్రమపై సర్టిఫికెట్ కోర్సు నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా తేనెటీగలు ఎన్ని రకాలు వాటిని ఉపయోగించి ప్రపంచ జనాభాకు సరిపోయే తేనెను పరిశ్రమ ద్వారా ఎలా ఉత్పత్తి చేయవచ్చు ,చెక్క బాక్స్ లను ఉపయోగించి వాటిలో మేలు రకపు రాణి,కూలి,మగ తేనెటీగలను తీసుకొని కాలనీ లాగా ఏర్పరచి తేనెను ఉత్పత్తి చేయటం పై, తేనెటీగలు,తేనె పట్టు,తేనె ఉపయోగాల గురించి సోదాహరణంగా వివరించి జువాలజీ విద్యార్థులలో తేనెటీగల పరిశ్రమ స్థాపించి అనేకులకు ఉపాధి కల్పించునట్లు ప్రోత్సహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్.బి. శ్రీనివాసులు పాల్గొని సర్టిఫికెట్స్ విద్యార్థులకు అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ ఎల్ సుధీర,డాక్టర్ సి.బాలనారాయణ, కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్.యు శ్రీనిత, జనార్ధన పాల్గొనడం జరిగినది.

## త్రిపురవరంలో అభివృద్ధి పనులను తనిఖీ చేసిన ఎంపీడీఓ దివిజ సంపతి



ఖాజీపేట, మేజర్‌న్యూస్: మండలపరిధిలో త్రిపురవరం గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగమైన సిసి రోడ్డు నిర్మాణాన్ని సోమవారం నాడు ఖాజీపేట ఎంపీడీఓ దివిజ సంపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని బావిని పరిశీలించి బావి యొక్క మరమ్మత్తులకి ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు. అలాగే గ్రామంలో చుట్టూ అడవిలాగ అల్లుకుపోయిన కంపచెట్లని, పిచ్చి మొక్కలను తొలగించేందుకు కూడా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు అని గ్రామాభివృద్ధి జరిగినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందని, గ్రామాల ఉన్నతికి అందరూ కలసికట్టుగా పాటుపడాలని ఎంపీడీఓ దివిజ సంపతి పేర్కొన్నారు.

## లీలావతి చారిటబుల్ ట్రస్ట్‌లో వృద్ధులకు అన్నదానం



లింగాల, మేజర్‌న్యూస్ : టిడిపి నాయకుడు దేవిరెడ్డి సంజీవ్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఇప్పట్ల గ్రామ సమీపంలోని లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని టిడిపి నాయకులు నిర్వహించారు. లింగాల గ్రామ సమీపంలో ఉన్న దీన బంధు ఆశ్రమంలో మానసిక వికలాంగులకు అల్పాహారం ఏర్పాటుచేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు దేవి రెడ్డి సంజీవరెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ ప్రజాసేవ చేసేందుకు భగవంతుడు ఆశీర్వదించాలని వారు కోరారు.

# ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు జాతీయ సేవా పథకం కార్యక్రమం

పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాలకు చెందిన నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు "జాతీయ సేవా పథకం"లో భాగంగా ఏడు రోజుల పాటు అనగా 04 జనవరి నుండి 10 జనవరి వరకు పులివెందుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ప్రత్యేక శిభిరాన్ని నిర్వహిస్తున్నారు. మూడవ రోజు సోమవారం అనగా 06 జనవరి న గ్రామంలో "స్వచ్ఛ భారత్ కార్యక్రమం" నిర్వహించారు అనంతరం "పండ్లు మరియు కూరగాయల విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ ప్రదర్శన" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ పాల్గొన్నారు. నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు అంగన్వాడీ ప్రీస్కూల్ పరిసర ప్రాంతాలలో చెత్తను తొలగించారు, ఈ మూడు పాఠశాలల పరిసర ప్రాంత మురుగునీటి కాలువల పూడికలును మొత్తం తీసివేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు స్వచ్ఛ భారత్ నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు అతి సులువుగా బొప్పాయి జామ్, టూటి ఫ్రూటి, మొదలగు ఇతర ఆహార పదార్థాల తయారీ విధానాలు స్వయంగా ప్రదర్శన చేసి చూపించారు. ఈ సందర్భంగా అధ్యాపకురాలు డాక్టర్ కీర్తి రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి విలువ ఆధారిత ఉత్పత్తుల యొక్క ఆవశ్యకత, వాటి ఉపయోగాలు గ్రామస్థులకు విపులంగా వివరించారు. ఈ సందర్భంగా బయట కంపెనీలతో పోలిస్తే కళాశాల వారు తయారు చేసిన జామ్ చాలా స్వచ్ఛముగా సులభమైన పద్ధతిలో ఉందని కొందరు గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ ఎమ్. మాధవ మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ సౌకర్యాలు చూడుటకు, శిక్షణా కార్యక్రమాలలో పాల్గొనుటకు గ్రామస్థులను కళాశాలకు ఆహ్వానించారు. దీనికి బదులిస్తూ కొందరు గ్రామస్థులు తదుపరి కళాశాల నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొనటానికి ఆసక్తిగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహవంతులైన గ్రామస్థులు, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, కళాశాల జాతియ సేవా పథకము కార్యక్రమ అధికారులు డాక్టర్. జయమ్మ మరియు డాక్టర్ నివేదిత, అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్. జాకిర్ బాషా, కె. సుబ్బారెడ్డి, నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.




## అన్యాయంగా సస్పెండ్ చేసిన 30 మంది డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవాలి

### డి.ఎం డౌన్ డౌన్.. అంటూ నినాదాలు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని ఆర్టీసీ డిపో లో సోమవారం ఆర్టీసీ అద్దె బస్సుల డ్రైవర్లు విధులకు హాజరుకాకుండా డి ఎం డౌన్ డౌన్, అంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డి ఎం వేధింపులు తాళలేక ఉన్నామని, తమల్ని వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ఆర్టీసీ డ్రైవర్లకు ఒక న్యాయం, అదే డ్రైవర్లకు ఒక న్యాయం చేస్తున్నారని, ఆర్టీసీ డ్రైవర్లు మూడు తప్పులు చేసిన సస్పెండ్ చేయకుండా క్షమించి వదిలేస్తారని,అదే అద్దె బస్సు డ్రైవర్లు ఒక చిన్న తప్పు చేసిన సస్పెండ్ చేస్తారన్నారు. కోర్టు ఆదేశాల మేరకు 30 ఎంజి లోపు వచ్చిన వారిని సస్పెండ్ చేయకూడదని ఆంక్షలు ఉన్నప్పటికీ, ఈ నియమాలను పాటించకుండా 18 శాతం రావడంతో 30 మంది డ్రైవర్లను సస్పెండ్ చేశారన్నారు. అలాగే దగ్గు మందు తాగినా కూడా సస్పెండ్ చేయడం దారుణమన్నారు. గత ఎన్నో సంవత్సరాల నుంచి ఆర్టీసీ అద్దె బస్సులో పనిచేస్తున్న ఇలాంటి వేధింపుల డిఎంను ఎన్నడూ చూడలేదని డిఎం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీలో ప్రభుత్వ డ్రైవర్లకు ఏ నియమ నిబంధనలు ఉన్నాయో ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లకు కూడా ఆ నియమ నిబంధనలు వర్తింపచేయాలని, పులివెందుల ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లు డిమాండ్ చేశారు.అనుభవం లేని డ్రైవర్ల ద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలు చేర్చే తామను అన్యాయంగా సస్పెండ్ చేస్తే తమతో పాటు తమకు కుటుంబాలు వీధిన పడతాయని, తమకు కూడా ఆర్టీసీ డ్రైవర్ల మాదిరే నియమ నిబంధనలు కల్పించాలని వారు అధికారులను కోరారు.

## భూ సమస్యలు పరిష్కరించకంటే ప్రజల్లో వ్యతిరేకత

### ఆర్డీవో జాన్ ఎర్విన్





కమలాపురం, మేజర్‌న్యూస్ : రెవెన్యూ సదస్సుల్లో ఇచ్చిన అర్జీలను పరిష్కరించలేకపోతే రైతుల్లో మనపై తీవ్ర వ్యతిరేకత వస్తోందని కడప ఆర్డీవో జాన్ ఎర్విన్ అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శివరామిరెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎక్కువగా రీసర్వే జరిగింది కాబట్టి ఇప్పటివరకు ఎక్కువ అర్జీలు వచ్చాయన్నారు. అప్పటి అధికారుల నిరక్ష్యం కారణంగా పలితాన్ని ప్రజలు అనుభవించాల్సి వచ్చిందన్నారు. అటువంటి పరిస్థితి రానీయకుండా మీరు క్షేత్రస్థాయి స్వయంగా వెళ్లి సమస్యలను పరిష్కరిస్తే మీకు మంచి పేరు వస్తోందన్నారు. ఏదైనా నిబంధనల ప్రకారం చేయలేనిదైతే ఎందుకు చేయలేదో కారణాలు వారికి చెప్పాలన్నారు. జిల్లాలోనే ఎక్కువగా 1188 అర్జీలు వచ్చాయని అనుకున్న సమయంలోపు వాటికి పరిష్కారం తప్పనిసరిగా చూపాల్సిన బాధ్యత మీపై ఉందని తెలిపారు.


## నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

తొండూరు, మేజర్‌న్యూస్: తొండూరు మండలం లోని గోటూరు, ఆగదూరు, సంతకొవ్వూరు, ఉడవగండ్ల, విద్యుత్ కేంద్రాల పరిధిలో విద్యుత్తు అంతరాయం ఏర్పడుతుంది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ ఉండదన్నారు. రైతులు, ప్రజలు సహకరించాలని తొండూరు విద్యుత్తు అధికారి ఓబులేసు తెలిపారు.

## వైసీపీకి రాజీనామా చేయడం లేదు

వేంపల్లె, మేజర్‌న్యూస్: వేంపల్లి పట్టణంలో ఎంపీటీసీ వైఎస్ఆర్సిపికి రాజీనామా చేయడం అవాస్తవం. ఆదివారం కొన్ని సోషల్ మీడియా మాధ్యమాలలో వైసీపీకి ఎంపీటీసీ రాజీనామా చేస్తున్నట్లు ఆరోపణలు రావడంతో ఆ పార్టీ నేతలు కొట్టి పడేశారు. గత 40 సంవత్సరాలుగా వైఎస్ఆర్ కుటుంబానికి అండగా ఉంటూ అన్ని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వాడని తెలిసింది. అంతేకాకుండా పట్టణంలో వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ ఆ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నారు. ఆయన ఎంపీటీసీ పరిధిలో సొంత నిధులతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలను పొందేవాడనీ. అలాంటి తరుణంలో ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు సాంఘిక మాధ్యమాల్లో అసత్య ఆరోపణలు వచ్చాయి. దీనిని ఎంపీటీసీ ఖండించారు. ఆ ఎంపిటిసి జీవితాంతం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వేంపల్లి జెడ్పిటిసి ఎం. రవికుమార్ రెడ్డికికి విధేయునుగా పనిచేస్తున్నట్లు తెలిపారు.

## రాజశేఖర్ రెడ్డిని సన్మానించిన ప్రైవేట్ ఉపాధ్యాయులు



కలసపాడు మేజర్‌న్యూస్ : వైయస్సార్సీపి కడప జిల్లా సెక్రెటరీ యాక్టివిటీ మెంబర్‌గా బాధ్యతలు చేపట్టిన సెక్రెటరీ చిత్త రాజశేఖర్ రెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు. కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ చిత్త రాజశేఖర్ రెడ్డికి ఇటీవల కడప జిల్లా వైఎస్ఆర్సిపి యాక్టివ్ సెక్రెటరీగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ బాషా, గోవింద్ రెడ్డి, రోశయ్య, ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

## కలసపాడు మండల చౌక దుకాణాలకు 29 దరఖాస్తులు



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండల పరిధిలోని 9 చౌక దుకాణాలకు సంబంధించి నూతన దరఖాస్తులు 29 మంది కలసపాడు మండలంలోని డీలర్లకు అప్లై చేసుకున్నారు తాసిల్దార్ మధురవాణి తెలిపారు.. వీటికి సంబంధించి 11వ తేదీ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.. ఈ అవకాశాన్ని ప్రతి దరఖాస్తుదారుడు సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు.

## ఘనంగా టిడిపి దేవి రెడ్డి సంజీవరెడ్డి పుట్టినరోజు వేడుకలు





లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని దొండ్ల వాగు గ్రామంలోని పులివెందుల టిడిపి సీనియర్ నాయకులు దేవి రెడ్డి సంజీవరెడ్డి పుట్టినరోజు వేడుకలు తన సొంత నివాసంలో కేక్ కట్ చేసి మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఇప్పట్ల గ్రామం వద్ద ఉన్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాలు, మరియు పండ్లు, అలాగే లింగాల గ్రామం వద్ద ఉన్న దీనబంధు ఆశ్రమంలో మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమాలు మరియు స్వీట్లు కార్యక్రమం చేశామని మండల నాయకులు తెలిపారు.

దేవి రెడ్డి సంజీవరెడ్డి మాట్లాడుతూ లింగాల మండల నాయకులకు కార్యకర్తలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు. మండల నాయకులు కార్యకర్తలు ఆయనకు బొకే ఇచ్చి, మరియు మొక్కలు ఇచ్చి పుట్టినరోజు విషెస్ చెప్పడం జరిగిందన్నారు.

## కోడి పందెములు నిర్వహించుట చట్టరీత్యా నేరం

### జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్



కడప, మేజర్‌న్యూస్ : కోడి పందెములు నిర్వహించుట - పాల్గొనుట చట్టరీత్యా నేరం అని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ అన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలోని సభా భవనంలో ప్రజా వినుతుల పరిష్కార వేదిక నందు కోడి పందెములు నిర్వహించుట - పాల్గొనుట చట్టరీత్యా నేరం అనే గోడపత్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ మాట్లాడుతూ కోడి పందెములు నిర్వహించుట - పాల్గొనుట చట్టరీత్యా నేరం మని జీవ జంతు సంరక్షణ చట్టం సెక్షన్ 34/1960 మరియు సెక్షన్ 10/1974 ప్రకారం కోడి పందెములు నిర్వహించుట చట్టరీత్యా నేరం అన్నారు. అందులో పాల్గొన్నవారు గాని, ప్రోత్సహించిన వారు గాని ఏ స్థలములో నిర్వహిస్తారో వారికి కూడా వర్తిస్తుందన్నారు. కోడి పందెములు నిర్వహించినచో 144 సి ఆర్ పి సి ప్రకారం శిక్షార్హులని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ శారదమ్మ, వ్యవసాయ శాఖ జెడి నాగేశ్వరరావు, జిల్లా పరిషత్తు సీఈవో ఓబులమ్మ, సంవర్ధక శాఖ అధికారులు వెంకట రమణయ్య, లీలా స్వర్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.


## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం, ఇల్లు, 2 ఎకరాలు భూమి ఇవ్వాలి



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండలంలోని కొండూరు గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం ఇల్లు రెండు ఎకరాలు భూమిని కేటాయించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఏరియా సమితి ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికి తిరుగుతూ అప్లికేషన్లను మహిళలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏరియా కార్యవర్గ సభ్యులు పివి రమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎలక్షన్ మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చినటువంటి హామీ ఏదైతే ఉందో పేదలకు ఇంటి స్థలాన్ని ఇచ్చి ఇల్లు కట్టిస్తానని చెప్పారని అలాగే రెండు ఎకరాల భూమిని పేద ప్రజలకు ఇస్తానని చెప్పారని గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి కోసం మూడు సెంట్లు అర్బన్ ప్రాంతాలలో రెండు సెంట్లు ఇస్తామని చెప్పారని ఇచ్చిన హామీని మాత్రం గాలికోదిలేసారని ఇప్పటికీ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు దాటినా కూడా ఏమాత్రం పట్టించు కోకపోవడం ప్రజలను మభ్యపెట్టే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చడంలో విఫలమైందని అందువల్ల భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సిపిఐ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని మండల కేంద్రాల్లోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మండలంలోని అర్హులైన లబ్ధిదారులు 10వ తేదీన శుక్రవారం అట్లూరు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు

## అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్



కడప, మేజర్‌న్యూస్: ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్)లో ప్రజల నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి, జడ్పి సీఈవో ఓబులమ్మ పిజిఆర్ఎస్ దరకాస్తు లపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర్ నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి నాగేశ్వరరావు, ఎస్డీసిలు వెంకటపతి, శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యులకు ఆపన్న హస్తం పాలకొండు రాజశేఖర్ రెడ్డి

### కష్టాలను తెలుసుకుని స్పందిస్తున్న తీరుతో ప్రజల హృదయాల్లో చోటు



అట్లూరు, మేజర్‌న్యూస్: బద్వేల్ నియోజకవర్గం లోని అట్లూరు మండలం కుంభగిరి గ్రామపంచాయతీలోని ప్రజలకు స్థానిక టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి చేస్తున్న కార్యక్రమాలతో కుంభగిరి పంచాయతీ ప్రజలు నాయకుడు అంటే ఇలానే ఉండాలి అనే విధంగా ఆయన పనిచేస్తున్న తీరుతో పంచాయతీలోనే కాకుండా మండల వ్యాప్తంగా కూడా ప్రజల హృదయాలలో చోటు సంపాదించుకుంటున్నారు పేద ప్రజల కష్టాలను అడిగిమరీ తెలుసుకుని పరిష్కరిస్తున్న ఆయన తీరుతో ప్రతి ఒక్కరు కూడా ప్రశంసిస్తున్నారు కుంభ గిరి గ్రామపంచాయతీలో ఇటీవల తెలుగు దేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు అనంతరం కుంభగిరి పంచాయతీ ప్రజల కోసం ఆయన సొంతంగా వాలంటీర్లను ఏర్పాటు చేసి పంచాయతీలోని ప్రజలకు ఏ ఇబ్బందులు ఉన్నా కూడా పరిష్కరించే విధంగా ముందుకు వెళ్తున్నారు పంచాయతీలో అనారోగ్యం కారణంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నటువంటి కుటుంబాలను గుర్తించి వారికి ఆర్థిక సాయం చేస్తున్నారు పంచాయతీలో మరియు ముఖ్యంగా ఎస్ వెంకటాపురం కాలనీలలో ఆర్థికంగా ఇబ్బంది పడి వివాహం చేసుకుంటున్న వధువులకు చీర,తాళిబొట్టులను, వివాహానికి కొంతమేర ఆర్థిక సాయం చేస్తున్నారు ఇటీవల పంచాయతీలోని ఎస్ వెంకటాపురం లో అనారోగ్యంతో మంచాన బడి ఇబ్బంది పడుతున్న చాలామందికి ఆర్థిక సాయం చేశారు ఇటీవల పంచాయతీలోని కోనేటిపల్లి గ్రామంలో గంప జయరామయ్య బైక్ పై నుండి ప్రమాదవశాత్తు గాయపడటంతో ఆయన కుటుంబాన్ని చరవాణిలో పరామర్శించి ఆరోగ్యం గురించి తెలుసుకొని 20000/- రూపాయలను ఆర్థిక సాయం చేశారు రాజశేఖర్ రెడ్డి తీరుతో మండల వ్యాప్తంగా ప్రజలలో కుంభగిరి పంచాయతీలో జరుగుతున్న విధంగానే మా పంచాయతీలో కూడా జరిగితే బాగుండు అనే విధంగా మండల వ్యాప్తంగా ప్రజలు చర్చించుకుంటున్నారు ఈ మధ్యకాలంలో ప్రతి ఒక్కరూ కూడా లీడర్ అంటే పాలకొండు రాజశేఖర్ రెడ్డి లాగా ప్రజలలో ఉండి వారితో మమేకమై కష్టాలను తెలుసుకొని పరిష్కరించే విధంగా చేయాలని భావిస్తున్నారు కుంభగిరి పంచాయతీలో ముఖ్యంగా ఎస్ వెంకటాపురం కాలనీలో ఎవరి నోట విన్నా కూడా రాజశేఖర్ రెడ్డి నామమే వస్తుండటంతో రానున్న పంచాయతీ ఎలక్షన్లలో కుంభగిరిలో తెలుగుదేశం పార్టీ జండా ఎగరవేయడం ఖాయంగా కాలనీలలో వినిపిస్తోందని పంచాయతీలో టిడిపి బలోపేతంపై రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు, నాయకులు పార్టీపై దృష్టి సారిస్తున్నామన్నారు రానున్న పంచాయతీ ఎలక్షన్లలో కుంభగిరిలో ఏ పార్టీది పై చేయి అవుతుందోనని మండల వ్యాప్తంగా ప్రజలలో ఆసక్తి రేపుతోంది

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

### నేడు 19 గ్రామాలలో జరుగనున్న రెవెన్యూ సదస్సులు : డిఆర్వో విశ్వేశ్వర నాయుడు

కడప, మేజర్‌న్యూస్: భూ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం జిల్లాలో 19 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బద్వేల్ రెవెన్యూ డివిజన్ లోని కలసపాడు మండలం పెండ్లిమర్రి, మండలం అక్కెంగుండ్ల, పోరుమామిల్ల మండలం రౌతుపల్లి, పులివెందుల రెవిన్యూ డివిజన్‌లోని చక్రాయపేట మండలం మారెళ్ళ మడక, సింహాద్రిపురం మండలం దేవతపురం, పులివెందుల మండలం వెంకటాంపల్లె (1120002), జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ లోని రాజుపాలెం మండలం పొట్టిపాడు, ప్రొద్దుటూరు మండలం ప్రొద్దుటూరు అర్బన్, మైలవరం మండలం వేపరాల, పెద్దముడియం మండలం కొండసుంకేసుల, కొండాపురం మండలం రేగడిపల్లి, జమ్మలమడుగు మండలం ధర్మాపురం, ముద్దనూరు మండలం కె.కొత్తపల్లి, దువ్వూరు మండలం గుడిపాడు, చాపాడు మండలం అనంతపురం, కడప రెవెన్యూ డివిజన్‌లోని పెండ్లిమర్రి మండలం ఎగువపల్లె, సి.కె దిన్నె మండలం చెర్లోపల్లె, కమలాపురం మండలం సి. గోపులాపురం, చెన్నూరు మండలం రాచినాయనపల్లి.. వెరసి మొత్తము 19 గ్రామాలలో మంగళవారం రెవెన్యూ సదస్సులు జరుగనున్నాయని డిఆర్వో ఆ ప్రకటనలో తెలిపారు.

# బ్రహ్మంగారిమఠం దేవస్థానం పైన అసత్య ప్రచారం తగదు

### శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి 8వ తరం ముని మనవడు వేంకటాద్రి స్వామి

బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవస్థానంపై గత కొంత కాలంగా కొందరు వ్యక్తులు పని కట్టుకొని చేస్తున్న దుష్ప్రచారాన్ని పూర్వపు మఠాధిపతుల మొదటి కుమారులు శ్రీ వేంకటాద్రి స్వామీ వారు తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి శిష్యులకు భక్తులకు గ్రామ ప్రజలకు హిందూ బంధువులకు విశ్వబ్రాహ్మణులకు వాస్తవాలను తెలియచెపుటకు ఈరోజు పత్రిక ముఖంగా ప్రకటన విడుదల చేయడం జరుగుతుందని గత కొంతకాలంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠంకు సంబంధించిన సమాధుల తొలగింపు అంశము సోషల్ మీడియాలో కొందరు పనిగట్టుకుని అసత్య ప్రచారాలను చేస్తూ అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని వాటిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని వాస్తవంగా ప్రస్తుతము స్వామివారి సమాధులు మరియు స్వామివారి వంశస్థులు తమ పూర్వీకుల సమాధులన్నీ సురక్షితంగా ఉన్నాయని ఈ సమాధులకు ప్రతినిత్యం పూజా కార్యక్రమాలు చేస్తున్నారని ఇటీవల కాలంలో ఆలయ ప్రాకార నిర్మాణంలో భాగంగా బయట పడిన శిథిలమైన సమాధులు కూడా శుభ్రపరచడం జరిగిందని ఈ సమాధులు స్వామివారి వంశస్థులు కావని ఎక్కడ కూడా సమాధులు ధ్వంసం చేయడం కానీ జరగలేదని ప్రస్తుతం మఠంకు సంబంధించిన మఠాధిపతుల విషయం గౌరవ హైకోర్టులో పెండింగ్ ఉండటం వలన ప్రభుత్వం వారు మఠం పరిపాలన సౌకర్యం కోసం పిట్ పర్సన్ను నియమించిందని ప్రస్తుత పిట్ పర్సన్ శంకర్ బాలాజీ పరిపాలనలో మఠం నందు అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని



ఈ అభివృద్ధి కార్యక్రమాలను ఓర్వలేని కొందరు వ్యక్తులు దుష్ప్రచారం చేస్తున్నారని కావున అలాంటి వారు చేసే దుష్ప్రచారాన్ని బ్రహ్మంగారి భక్తులు ఎవరు నమ్మద్దని హిందూ బంధువులందరికీ కూడా తెలియజేస్తున్నామని వారు తెలియజేశారు.

# అదృశ్యమైన మహిళను తండ్రికి అప్పగించిన పోలీసులు

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలం చల్లగిరిగేల హరిజనవాడకు చెందిన మల్లికార్జున భార్య పిల్లి కావ్య వయస్సు 29 సం"లు. ఆమె డిసెంబర్ 23వ తేదిన ఇంటి నుండి పోరుమామిళ్ల కు ఆటో లో వెళ్లి తిరిగి రాలేదు అని మల్లికార్జున పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. అతని ఫిర్యాదు మేరకు పోరుమామిళ్ల సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి డిసెంబర్ 28వ తేదీన కేసు నమోదు చేయడం జరిగింది. అనంతరం పోలీసులు దర్యాప్తు చేసి ఆచూకీ కనుగొని హైదరాబాదులో ఉన్న ఆ మహిళను సోమవారం ఆమె తండ్రికి అప్పగించడం జరిగింది. అదృశ్యమైన మహిళా తన కుటుంబం లోని మనస్పర్థల వలన బ్రతుకు తెరువు కోసం ఇంటి నుండి హైదరాబాదుకు వెళ్ళినట్లు తెలిసినది.

## పంచాయితీ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఏర్పాటు



అట్లూరు, మేజర్‌న్యూస్: కడప జిల్లా అట్లూరు మండల పంచాయతీ కార్యదర్శుల నూతన సంఘం సోమవారం ఏర్పాటయింది అట్లూరు మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా కె సుధాకర్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఉపాధ్యక్షుడిగా ఎ.ఆనందరావు జనరల్ సెక్రటరీగా నరేంద్ర యాదవ్ ట్రెజరర్‌గా బి. స్రవంతి సలహాదారుగా కేశవరెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా కలిసి సమర్థవంతంగా పనిచేస్తామని అట్లూరు మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు కె సుధాకర్ బాబు తెలిపారు.

# పాత ఖైదీలు, తీవ్ర అనారోగ్యంతో ఉన్న ఖైదీలపై సమీక్షా సమావేశం



కడప, మేజర్‌న్యూస్: సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ న్యాయ సేవా సదన్ కడప నందు "పాత ఖైదీలు, తీవ్ర అనారోగ్యంతో ఉన్న ఖైదీలు మొదలు అంశాలపై జిల్లా కమిటీతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాత ఖైదీలు తీవ్ర అనారోగ్యంతో ఉన్న ఖైదీలు వారి అంశాల గురించి చర్చించడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలగంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

# కేంద్ర కారాగారము, మహిళల కారాగారాము, ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్‌ల తనిఖీ



కడప, మేజర్‌న్యూస్: సోమవారం ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ–మరియు–సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారు కడప పురుషుల కేంద్ర కారాగారము, మహిళల కారాగారామును, ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ లను విజిట్ , తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు, మానసిక వ్యాధిగ్రస్తులైన ఖైదీలతో మాట్లాడడం జరిగినది, సకాలంలో డాక్టర్ సలహాలు తీసుకుంటూ మందులు వాడాలి, అనంతరం జైలు పరిసరాలను, రిజిస్టర్ లను పరిశీలించి తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది, ప్రిజం లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో కేంద్ర కారాగారము సూపరిండెంట్, మహిళ కారాగారపు సూపరిండెంట్ మరియు ఖైదీలు పాల్గొన్నారు.

# రీ సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం

## సర్వే జిల్లా అధికారి మురళీ కృష్ణ






చెన్నూరు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ సర్వేతో గ్రామాలలో ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులు దగ్గరుండి తమ భూములను సర్వే చేయించుకోవాలని సర్వే జిల్లా అధికారి మురళీ కృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని శివాలపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న భూ సర్వేపై రైతులకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో రైతులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం అయన మాట్లాడుతూ భూ రీ సర్వేలో పైలెట్ ప్రాజెక్ట్ గా శివాలపల్లి గ్రామం ఎంపిక అయ్యిందన్నారు. వివాదాలకు ఆరోపణలకు ఆస్కారం లేకుండా సర్వే నిర్వహించాలన్నారు. అధికారులు భూ రీ సర్వేను పక్కాగా నిర్వహించాలని రైతులు సంతృప్తి చెందేలా సర్వే ఉండాలని సూచించారు. అనంతరం తహసీల్దార్ సరస్వతీ మాట్లాడుతూ భూ సర్వే పై ఈ నెల 9న రైతులతో గ్రామసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామ సభలో రైతులకు రీ సర్వే పై అవగాహన కల్పిస్తామని కావున గ్రామ సభకు రైతులు తప్పక హాజరుకావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటరమణ, అర్ఐ కౌశిక్, మండల సర్వేయర్ సోమశేఖర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, వీఆర్వో వెంకటసుబ్బయ్య, విలేజ్ సర్వేయర్లు, వీఆర్ఏలు, రైతులు పాల్గొన్నారు.

# సమయ పాలనను కచ్చితంగా పాటించాలి

## సచివాలయాల ఆకస్మిక తనిఖీ



ముద్దనూరు, మేజర్‌న్యూస్: సమయపాలన కచ్చితంగా పాటించాలని ముద్దనూరు ఎంపీడీవో ముకుంద రెడ్డి తెలిపారు. ఉద్యోగులు విధులకు కచ్చితంగా సమయానికి హాజరు కావాలని అలా హాజరు కాని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సోమవారం ముద్దనూరు లోని రెండు సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హాజరు పట్టిక పరిశీలించి ఆలస్యంగా హాజరు నమోదు చేసిన సిబ్బందికి మెమో జారీ చేయాలని, ముద్దనూరు కార్యదర్శి నరసింహులను ఆదేశించడం జరిగిందన్నారు. సమయపాలన పాటిస్తూ సమయానికి విధులకు హాజరై ప్రజలకు సకాలంలో అందుబాటులో ఉండాలని తెలుపడం జరిగిందన్నారు. ప్రజల పనులపై ఏమాత్రం జాప్యం వహించక సత్వరమే పూర్తి చేయాలన్నారు. అలాగే ఈ సచివాలయాల పరిధిలో జరుగుతున్న సర్వేలపై సమీక్షను నిర్వహించడం జరిగిందన్నారు.

# రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటాం

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి





పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందులలో పురాణ ప్రసిద్ధి చెందిన శ్రీకృష్ణదేవరాయల నాటి కాలంలో నిర్మితమైన శ్రీ రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ధనుర్మాసాన్ని పురస్కరించుకొని సోమవారం ఆలయంలో శ్రీ రంగనాథ స్వామిని వారు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అలాగే ఆలయ పరిసరాలను పరిశీలించి వివరాలను ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకటరమణ అని అడిగి తెలుసుకున్నారు. ఆలయంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులు, అవసరమైన ఇతర అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డికి ఈవో వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ రంగనాథ స్వామి ఆలయ ఎంతో మహిమాన్వితమైనదని, చిన్నప్పటినుంచి ఆలయాన్ని చూస్తూనే ఉన్నానని ఆలయ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఇక్కడ నిలిచిపోయిన అభివృద్ధి పనులను కొనసాగిస్తామని, నిలిచిపోయిన సదరు అభివృద్ధి కార్యక్రమాలను ఆలయ కార్యవర్గం తమ దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. అనంతరం ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లపై ఈవో వెంకటరమణతో చర్చించారు. అంతకుముందు ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ శర్మ, గిరిధర శర్మలు వేదమంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గుప్తా మెడికల్ అధినేత మేడం దినేష్ కుమార్, డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ శివశంకర్, శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు, టిడిపి నాయకులు టైలర్ శివారెడ్డి, జర్నలిస్ట్ జయరాం రెడ్డి, తదితరు నాయకులు వెంట ఉన్నారు.

# కలమల్ల సిద్దేశ్వర స్వామి ఆలయ భూములను రి సర్వే చేయించండి

## పాత కలమల్ల సిద్దేశ్వర స్వామి ఆలయ కమిటీ



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని కలమల్ల గ్రామంలో పాత కలమల్లలో ఉన్న శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ భూములపై రీ సర్వే చేయించి దేవాలయ భూములను ఆలయానికి అప్పగించాలని ఆలయ కమిటీ నిర్వాహకులు డిమాండ్ చేశారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాతకలమల్లలో పూర్వం రేనాటి చోళులు వంశానికి చెందిన ధనుంజయుడు ఇక్కడ శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయము శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయము ఆంజనేయస్వామి ఆలయము నిర్మించారన్నారు. క్రీస్తు శకం 575 సంవత్సరంలో 4 ఎకరాల 85 సెంట్లలో 3 దేవస్థానములు భురుజు కూడా ఒక కోట నిర్మించారని, అప్పటినుంచి తెలుగు శాసనాలు కూడా ఇక్కడే ఉన్నట్లు వారు తెలియజేశారు. ఈ ఆలయం ప్రారంభంలో ఉన్న శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయముకు సంబంధించి సుమారు 63 ఎకరాల దేవాలయ భూమి ఉందన్నారు అయితే ఆ భూమిని కొందరు ఈ సిద్దేశ్వర స్వామి ఆలయం పేరు పెట్టుకుని ఆ భూమి నుంచి వచ్చే ఆదాయంలో తీసుకుంటున్నారని వాపోయారు ఇప్పటికైనా దేవాదాయ శాఖ అధికారులు స్పందించి పాతకలమల్ల సిద్దేశ్వర స్వామి ఆలయ ముకు సంబంధించిన భూములపై రీ సర్వే చేసి పాత కలమల్ల సిద్ధిరస్తు సిద్దేశ్వర స్వామి ఆలయంలో భూములు అప్పగించాలని వారు డిమాండ్ చేశారు .దీనిపై ఇదివరకే జిల్లా కలెక్టర్ విన్నవించామన్నారు. పాత కలమల్ల సిద్దేశ్వర స్వామి ఆలయంకు సంబంధించి అన్ని రకాల రికార్డులు ఉన్నాయన్నారు అయితే ఈ ఆలయ భూములను వేరే ఆలయ భూములకు మార్చి ఇదే ఆలయం పేరు పెట్టుకొని భూములపై వస్తున్న ఆదాయాలను స్వాహా చేస్తున్నారని వారు విమర్శించారు. దీనిపైప్రభుత్వం జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రీ సర్వే చేసి ఆలయ భూముల పైన ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు.

# ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

## జాబ్ మేళా ప్రభుత్వముదా... లేక పార్టీదా
## మున్సిపాలిటీ చైర్మన్ వరప్రసాద్



పులివెందుల, మేజర్ న్యూస్: ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న జాబ్‌మేళా నో లేక తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న జాబ్ మేళా నా అనే ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాలి అని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మండిపడ్డారు. ఈ సందర్భంగా సోమవారం విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గానికి సంబంధించిన ప్రజా ప్రతినిధులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి , ఎంపి వైయస్ అవినాష్ రెడ్డి ఫోటోలు లేకుండా టీడీపీ నాయకుల ఫోటోలతో జాబ్ మేళ ఎలా నిర్వహించారు అని ఆయన ప్రశ్నించారు. అవార్డుకు సంబంధించి కౌన్సిలర్‌కు గాని, మున్సిపల్ ప్రథమ పౌరుడు అయినాచైర్మన్ గాని ఆహ్వానించకపోవడం దేనికి నిదర్శనం అన్నారు. ప్రజాస్వామ్య పాలన లో ఉన్నామా లేక నియంతృత్వ పాలన లో ఉన్నామా అర్థం కావడం లేదన్నారు. గతంలో ప్రతి ప్రారంభోత్సవ శిలా ఫలకాలు పైన ప్రోటోకాల్ కచ్చితంగా పాటించమని సాక్షాత్ ఎంపి అవినాష్ రెడ్డి అధికారులకు చెప్పేవారు అన్నారు. కనీసం ప్రోటోకాల్ పాటించని , నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే అధికారులపై ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తాం అన్నారు. వారు పట్టించుకోకపోతే కోర్టు లకు వెళ్లి తేల్చుకుంటాం అని ఆయన అన్నారు. ఇలాంటి అధికారులు ఉన్నంతవరకు ప్రోటోకాల్ అనే పదానికి అర్థం లేకుండా పోతుందన్నారు.